


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 22 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 6


# గుజరాతి పటేల్ సమాజం కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం గుజరాతి పటేల్ సమాజం యొక్క కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వ రావు విచ్చేసి కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంఘం యొక్క ప్రాముఖ్యత,వీరి యొక్క జీవనశైలి గురించి మాట్లాడారు.ఖమ్మం నగరం లో వివిధ రకాల వ్యాపారాలు చాలా కష్టపడి చేశారు. ఇప్పటికీ ఈ సంఘ ప్రజలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండటానికి ఇష్టపడతారు. ఇంటి పెద్ద చెప్పిన మాట జవదాటరు , మహిళలు కూడా ఇంటి కార్యకలాపాలు చూసుకుంటూ తమ చిన్న పిల్లలకు మంచి సంస్కారం నైతిక విలువలను నేర్పిస్తారు ఇది భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని తెలిపారు. ఖమ్మంలో అనేక ప్రాంతాలలో రోడ్ల విస్తీర్ణం ద్వారా

మిగతా 2 లో...



# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రత్యేక పాఠ్యసామగ్రి
- ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల

మిగతా 2 లో...

# భూ రికార్డుల్లో 'సువర్ణాధ్యాయం'!

- కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్.. రాష్ట్రంలో కొత్త శకం
- భూధార్‌తో రైతు హక్కుకు శాశ్వత భరోసా. పాలేరు గడ్డపై సంస్కరణల జెండా
- ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 'భూభారతి' అమలుకు మంత్రి పొంగులేటి అంకురార్పణ



**పాలేరు ఆర్.సి. ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి:** తెలంగాణ రెవెన్యూ చరిత్రలో మంగళవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న భూ తగాదాలకు చరమగీతం పాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్' ప్రక్రియ పట్టాలెక్కింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కుసుమంచి మండలం నుంచి ఈ విప్లవాత్మక మార్పుకు అంకురార్పణ చేశారు. రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని, ఆ హక్కుకు సర్వే మ్యాప్ మరియు భూధార్‌తో రక్షణ కల్పించినప్పుడే

మిగతా 2 లో...

# ఆకస్మిక తనీఖీలు చేసిన ఎంపీడీఓ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** వసతి గృహాలలో విద్యార్థులకు ఇంట్లో ఉన్నామనే భావన కలిగేలా సౌకర్యాలు కల్పించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టోర్ గదులను సందర్శించారు. కూరగాయలు, సరుకుల నాణ్యత ను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గృహాంలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం వసతి గృహాల ను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత విషయంలో రాజీపడోద్దని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వసతి గృహాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమాధికారులు నరేందర్రెడ్డి, మున్నీబేగం తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు పీపీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



**కల్లూరు, ఏప్రిల్ 21 : ప్రజాజ్యోతి** కల్లూరు మండలంలోని మార్కెట్ యార్డ్‌లో ఉన్న పీపీసీ (ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్) కేంద్రాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సోమవారం సమగ్రంగా పరిశీలించారు. ప్రత్యక్ష పర్యవేక్షణ కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ రైతులతో, కేంద్ర ఇన్‌చార్జ్‌లతో నేరుగా మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కీలక అంశాలపై సమీక్ష మిల్లర్ ట్యాగింగ్, గన్నీ సంచుల సమీకరణ, ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లపై వివరంగా చర్చించారు. కేంద్రంలో ప్రస్తుతం అమలవుతున్న విధానాలు, రైతులకు అందుబాటులో

మిగతా 2 లో...

## స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు మంత్రి తుమ్మల కు ఆహ్వానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో స్వయంభూవై వెలసిన శ్రీ సంభాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం(గుట్ట) నందు 28-04-2026 నుండి 02-05-2026 వరకు జరగనున్న శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ స్వామి వారి బ్రమ్మోత్సవాలు రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంగళవారం ఉదయం ఆహ్వానించారు.ఈ కార్యక్రమములో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ ,కార్యనిర్వహణాధికారి జగన్మోహన రావు , అభివృద్ధి కమిటీ సభ్యులు రవి, సాయి, చల్ల మధు, నాగేంద్ర, సీతారాములు,రాధికా , ఇతర సభ్యులు,అర్చకులు నరహరి రామకృష్ణ చార్యులు , సాయిరాం శర్మ (వేదపండితులు) లు పాల్గొన్నారు.

## గుజరాతి పటేల్ సమాజం కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి జరుగుతుందని ఏ ప్రాంతమైన స్థానిక ప్రజల అభీష్టం మేరకు రోడ్ల విస్తీర్ణ చేపడతానని తెలియజేశారు. ఈ రెండున్నర సంవత్సరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్ల విస్తీర్ణ పనులు జరిగాయని రానున్న ఐదు సంవత్సరాలలో మరొకమారు ప్రజల కోరిక మేరకు,ఆలోచనలకు అనుగుణంగా ప్రశాంతమైనటువంటి స్వచ్ఛమైన ఖమ్మం దిశగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.త్రీ టౌన్ ప్రాంతంలో సుందరీకరమైన కేబుల్ బ్రిడ్జి,అధునాతన వ్యవసాయ మార్కెట్, అదేవిధంగా ఖమ్మంలో ఖిల్లా పై రోపువే ఏర్పాటు చేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ వ్యక్తిని బెదిరించడం గాని, బలవంతంగా గాని రోడ్డు విస్తరణ పనులు చేయలేదని స్థానిక ప్రజల అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ ఈ యొక్క కమ్యూనిటీ హాల్ మా సమాజ ప్రజలకే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందని అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్,ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి,ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పాడిబండ్ల యుగంధర్,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ , స్థానిక కార్పొరేటర్ యర్ర గోపి,గుజరాతి సమాజ్ తరపున ఛగన్ పటేల్,దినేష్ పటేల్ మొదలైన అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లూరు పీపీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న సౌకర్యాలను పరిశీలించడంతో పాటు ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. పరిశీలన అనంతరం సబ్-కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ధాన్యం విక్రయానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను వెంటనే సమకూర్చాలని ఆదేశాలు జారీ చేశారు.

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై,సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ,ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు.విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించామని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి,వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు.ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు.డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని,రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు.

అక్షరాలు, పదాలు,వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు.అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు



55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు.పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ,వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు.ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించామని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు.ఈ విజయానికి ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు.ఫిబ్రవరి 2026లో SCERT బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు.మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా,ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు.ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు.

అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి,విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్,మండల విద్యా శాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థినీ,విద్యార్థులు, సంబంధిత అధికారులు, సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల్లో 'సువర్ణాధ్యాయం'!

(మొదటి పేజీ తరువాయి...)

రైతు కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్. వివాదాలకు శాశ్వత చెక్**

గతంలో రిజిస్ట్రేషన్ అంటే కేవలం కాగితాల మీద రాసుకునే దస్తావేజులు మాత్రమే ఉండేవి. దీనివల్ల సరిహద్దు వివాదాలు తలెత్తి రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ 'భూభారతి' చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన స్పష్టమైన సర్వే మ్యాప్ (ఎల్ పి ఎం) ఉండటాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని సర్వే నంబర్ 156/ఇ/1 లో గల ఒక ఎకరా నాలుగు గుంటల భూమికి సంబంధించి రాష్ట్రంలోనే తొలి 'మ్యాప్ ఆధారిత' రిజిస్ట్రేషన్ జరిగింది. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రైతు భాగం కిషన్ రావు తన భూమిని, అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయించగా తహసీల్దార్ కార్యాలయంలో భూమి హద్దులతో కూడిన మ్యాప్‌ను జతచేసి ప్రక్రియను పూర్తి చేశారు. దీనివల్ల భవిష్యత్తులో పొరుగు రైతులతో వచ్చే సరిహద్దు తగాదాలకు ఇకపై తావుండదు.

**భూమికి విశిష్ట గుర్తింపు. భూధార్'తో పక్కా భద్రత**

మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే, ఇకపై ప్రతి భూకమతానికి ఒక విశిష్టమైన 'భూధార్' నెంబర్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. కూసుమంచిలో జరిగిన ఈ చారిత్రక రిజిస్ట్రేషన్‌కు '795GCHDCUPJ7H0' అనే భూధార్ సంఖ్యను (భూ కమత పటము-1) కేటాయించారు. దీనివల్ల భూమి యజమాని వివరాలు, విస్తీర్ణంపై ఎలాంటి సందేహాలకు తావుండదు. యాజమాన్య హక్కులను శాశ్వతంగా నిర్ధారించడమే కాకుండా, ఎవరైనా స్వచ్ఛందంగా తమ ఆస్తుల సర్వే సర్టిఫికేట్ పొందాలనుకుంటే కూడా దరఖాస్తు చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఈ విధానం ద్వారా భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకత వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్.. దేశానికే దిక్సూచి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రూపొందించిన 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఈ నెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలాల్లో ఈ కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. పాతకాలపు గొలుసు సర్వేలకు స్వస్తి పలికి, అత్యాధునిక 'రోవర్ల' సహాయంతో కచ్చితమైన కొలతలు తీస్తున్నారు. ఈ వినూత్న విధానం త్వరలోనే దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవనుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# విశ్వబ్రాహ్మణులను విడదీయాలని ప్రభుత్వ కుట్ర

- సర్వే గణాంకాలను తక్షణమే సవరించాలి.
- విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి డిమాండ్.



**కారేపల్లి ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సామాజిక వర్గాన్ని అవమానపరిచే రీతిలో గణాంకాలను విడుదల చేయడాన్ని విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి తీవ్రంగా ఖండించారు.మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మండల విశ్వకర్మ/విశ్వబ్రాహ్మణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు వేములూరి కోటాచారితో కలిసి ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలపై అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.సి–బి గ్రూపులో సీరియల్ నంబర్ 21లో ఉన్న 'విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ' అనే చట్టబద్ధమైన కుల నామాన్ని పక్కన పెట్టి,కేవలం వృత్తుల వారీగా జనాభాను ముక్కలు చేసి చూపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇది విశ్వకర్మల అస్తిత్వాన్ని దెబ్బతీసి, కులాన్ని బలహీనపరిచే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఇతర కులాల పేర్లను మాతృభాషలో గౌరవప్రదంగా పేర్కొంటూ, విశ్వబ్రాహ్మణులను మాత్రం గోల్డ్ స్మిత్,బ్లాక్ స్మిత్,బ్రాంజ్ స్మిత్ అంటూ ఆంగ్ల పదాలతో విడగొట్టి చూపడం భాషా వివక్షే కాకుండా,సామాజిక వర్గ గౌరవాన్ని కించపరచడమేనని మండిపడ్డారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన అంకెల్లో పారదర్శకత లేదని,ఒకవేళ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గ్రామాల వారీగా సర్వే చేసిన లబ్ధిదారుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సర్వే రికార్డులలో వృత్తి పేరును తొలగించి, 'విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ' అనే కుల నామాన్ని పునరుద్ధరించాలని, విడివిడిగా చూపిన ఐదు వృత్తుల గణాంకాలను ఏకం చేసి పూర్తి జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో నిర్వహించే ఏ గణన అయినా కుల నామాలతోనే జరగాలని స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం అంకెల కోసం మాత్రమే కాదు, విశ్వకర్మల ఆత్మగౌరవం కోసమని,ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికే నిర్వహించిన సర్వేను ఉపసంహరించుకొని నూతనంగా విశ్వకర్మ పేరుతో సర్వే చేసి తమ జాతీయలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు అద్దంకి వీరభద్రచారి,పోలోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆకుకూరలు తినాలి

- సర్పంచ్ బానోతు పద్మ, సూపర్వైజర్ గీతా బాయ్



**కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనిచిన్న మడంపల్లి లో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం సర్పంచ్ బానోతు పద్మ,సూపర్వైజర్ గీతాబాయిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రంలో నేర్పి స్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రీస్కూల్ మెటీరియల్ డిస్ప్లే చేయడం జరిగింది. పిల్లలచే రైమ్స్ ,అభినయ గీతాలు పాటించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిరోజు 3–6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలి,అదేవిధంగా గర్భిణీ ,బాలింతలు మంచి పోషక ఆహారాలు గ్రామాల్లో దొరుకుతున్న ఆకుకూరలు ప్రతిరోజు తినాలి, ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో పెడుతున్న పోషకాహారం గర్భిణీలు , బాలింతలు , పిల్లలు తప్పనిసరిగా తినాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సరికొండ సుజాత , తల్లులు, గ్రామ పెద్దలు, ప్రీ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్లు సోమందల దయ, మోకాళ్ళ అన్నపూర్ణ , ధారావత్ మౌనిక , జిగట సక్కుబాయి, అంగన్వాడి ఆయా కురుసా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల శారణాలయంలో సర్పంచ్ తనయుడు ఫక్రుద్దీన్ జన్మదిన వేడుకలు





**వేంసూరు. ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి** మండలకేంద్రమైన వేంసూరులోని గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తన యుడు శంషుద్దీన్ జన్మదిన వేడుకలను వృద్ధుల శరణాలయంలో ఘనంగా జరుపుకున్నారు.శంషుద్దీన్ తానే స్వయంగా అందరికీ అన్నం వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, వార్డ్ మెంబర్లు, మరియు ఆరోగ్య మాత అమ్మగార్లు, మరియు వృద్ధులు పాల్గొన్నారు. శంషుద్దీన్ ని పలువురు అభినందిస్తూ దీవించారు.

## తాను చదువుకున్న కాలేజ్ కే చీఫ్ గెస్ట్ గా సర్పంచ్

**కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజ్ లో ఉన్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెంటల్ స్కూల్ & జూ. కాలేజ్ లో మంగళవారం స్పెషల్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కృషితొ ఈ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయటం జరిగింది . ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనారిటీ స్కూల్ల నుంచి వచ్చిన విద్యార్థినిలు ఈ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి, వేసవి కాలం దృష్ట్య తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్య తో పాటు ఆటపాటలు లో కూడా విద్యార్థినిలు రాణించాలి అని, తాను చదువుకున్న కాలేజ్ కే చీఫ్ గెస్ట్ గా రావటం చాలా సంతోషం గా ఉంది అని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి ఏం కావాలన్న తమ దృష్టికి తీసుకోని రావాలని, విద్యార్థినులకు మెనూ చార్ట్ ప్రకారం భోజన వసతులు కల్పించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండి . ముజాహిద్ , ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త శ్రీమతి ఎం జె . అరుణ కుమారి , విజిలెన్స్ అధికారి సీతారాములు , రవూఫ్ ,ప్రిన్సిపాల్ D. సావిత్రి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్తీయ శివాజీ, కోచ్‌లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి సహకారం తోనే
- మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు
- రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు



**వేంసూరు ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారం తోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు అయినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు అన్నారు. మర్లపాడు గ్రామంలో సోమవారం సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, సర్పంచ్ ఆంద్రియ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతుల విజ్ఞప్తి మేరకు, మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఆధారంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి, దృష్టికి తీసుకెళ్ళి సాధించటం జరిగిందన్నారు. మండల రైతాంగానికి కొనుగోలు కేంద్రం అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిబంధనల మేరకు మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. కందుకూరు గ్రామంలో కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర రెడ్డి, సర్పంచులు గడిపర్తి శ్రీనివాసరావు, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు వెల్ది జగన్మోహనరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వేంసూరు ఎండి ఫక్రుద్దీన్, రంగారెడ్డి, భర్మవత్ రాము, వైయస్ బంజారా రంగారెడ్డి, ఉప సర్పంచ్ మందపాటి రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మల్లెల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ మట్ట ప్రసాద్, మాజీ సర్పంచ్ గరికపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పామర్తి లక్ష్మి అశోక్, దాసరి రామకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రా సత్యనారాయణ, ఒగ్గు కరుణాకరరెడ్డి, మందపాటి శ్రీనివాసరావు, గన్నెన్ని సురేష్, కేశవరావు, తోట సత్యనారాయణ, ఈశ్వర చారి, బండి శ్రీనివాసరెడ్డి, గొర్ల రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేడ వెంకటేశ్వరరావు, చీరాల రామారావు, తహశీల్దార్ మాణిక్ రావు, ఎంపీడీఓ రంజిత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ కిషోర్, స్పెషల్ ఆఫీసర్ విశ్వజిత్, వ్యవసాయ అధికారి రామమోహన్, సీఈఓ సూర్యప్రకాశ్ రెడ్డి, సిబ్బంది రాంపుల్లయ్య, జుబ్బూరి చెన్నారావు తో పాటు సహకార సంఘాల కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహర్తి తీర్చడమే నా లక్ష్యం

- భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్




**కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:** వేసవి కాలం లో ప్రజల దాహర్తి తీర్చడమే నా ప్రధానలక్ష్యంగా పనిచేస్తున్నాం అని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు, మంచి నీటి కొరత తీర్చడానికి గాను మంగళవారం భాగ్యనగర్ తండా 5 వార్డ్ లో వేసిన మంచినీటి బోర్ కు మోటార్ బిగించి ప్రజలకు మంచినీటి సరఫరా ప్రారంభించినారు.సర్పంచ్ మాట్లాడు తూ అందరు నీటిని పొదుపుగా వాడుకోవాలని, పక్షుల, ఇతర జీవలా కొరకు మంచినీటి పాత్రలు ఏర్పాట్లు చేయాలనీ ప్రజల కు సూచించారు, ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యురాలు జర్పలా సంధ్య, పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్, సందీప్, సోమ్లా, గిరిప్రసాద్, ఝూంకిలాల్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, రాందాస్ రమేష్, రాధా, చరణ్ మిషన్ భగీరథ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతి జన్మదిన వేడుకలు

- శాంతి నిలయంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం

**బోనకల్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ 63వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నూతి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మానసిక వికలాంగుల శాంతి నిలయంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు హేమూన్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పాసంగుల పాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నేతన్న భరోసా' పథకం ద్వారా ఆర్థిక భద్రత
- 151 మంది చేనేత కార్మికులకు మొత్తం రూ. 4,56,000 నేతన్న భరోసా చెక్కుల పంపిణీ
- కలెక్టరేట్‌లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్‌లో మంగళవారం 151 మంది అర్హులైన చేనేత కార్మికులకు మొత్తం రూ. 4,56,000 విలువైన 'నేతన్న భరోసా' చెక్కులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేనేత కార్మికులకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. 'నేతన్న భరోసా' పథకం ద్వారా కార్మికులకు భరోసా కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని చెప్పారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నేతన్నలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.హన్మకొండ చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఈ చెక్కుల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. 151 మంది చేనేత కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులు, జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పి.వి.ఎన్.ఆర్ కాలనీ ఫంక్షన్ హాల్ ప్రారంభించండి

- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటి



**సత్తుపల్లి ఏప్రిల్21(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి ఏరియాలోని పి.వి.ఎన్.ఆర్ సెంటెనరీ కాలనీ లో నిర్మించిన ఫంక్షన్ హాల్,ఇండోర్ స్టేడియంలో వెంటనే ప్రారంభించాలని,ఫంక్షన్ హాల్ లోని ఎలక్ట్రికల్ కనెక్షన్స్ పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని వెంటనే పూర్తి చేసి, కార్మికుల కుటుంబాలకు ఉపయోగపడేలా ఏసీ సదుపాయాన్ని కూడా కల్పించాలని,352 కుటుంబాలు కాలనీలో నివసిస్తున్న వారి ఫంక్షన్లకు సత్తుపల్లిలో బయట ఫంక్షన్ హాల్ లో లక్షల ఖర్చు పెడుతున్నారు. ఈ విషయంలో యాజమాన్యం స్పందించి వెంటనే ఫంక్షన్ హాల్ ఓపెన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు యాజమాన్యాన్ని కోరినారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియం కూడా త్వరగా ఓపెన్ చేసి అందరికీ ఉపయోగపడేలా అందుబాటులో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్ ,కిష్టారంపిట్ సెక్రెటరీ బాలాజీ, మైనింగ్ స్టాప్ నాయకులు శ్రీనివాస్, కాజా, శ్రీధర్, సురేష్, నజీర్,రామచందర్ ఇక్బాల్ ,రమేష్,రాము లింగమూర్తి,రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రైతుల రాస్తారోకో

- భారీగా నిలిచిపోయిన వాహనాలు
- పోరాటంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సాధించుకున్న అన్నదాతలు
- వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై మధిర క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించిన రైతులు
- సంఘటన స్థలానికి చేరుకున్న వ్యవసాయ శాఖ అధికారి, ఎస్సై పొదిలి వెంకన్న
- భారీగా ట్రాఫిక్కు అంతరాయం
- కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన డిఎం శ్యాం కుమార్
- డిఎం హామీతో ఆందోళన విరమించిన అన్నదాతలు



**బోనకల్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** మాటలతో, వినతి పత్రాలతో సమస్య పరిష్కారం కాలేదు. పోరాటం తోటే సమస్య పరిష్కారం అవుతుందని అన్నదాతలు భావించారు. ఆ విధంగానే రెండు గంటల పాటు వైరా – జగ్గయ్య పేట ప్రధాన రహదారిపై మధిర క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించి విజయం సాధించారు. సంఘటన స్థలానికి ఎస్సై పొదిలి వెంకన్న, మం డల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో చర్చలు జరిపిన స్పష్టమైన హామీ ఇచ్చే అంతవరకు ఆందోళన విరమించేది లేదని అన్నదాతలు స్పష్టం చేశారు. మండల పరిధి లోని పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలో పెద్ద బీరవల్లి, జానకిపురం, సీతానగరం, గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ సొసైటీ పరిధిలో అన్నదాతల 1,806 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారు. దాదాపు ఈ మూడు గ్రామాలలో 50 శాతానికి పైగానే మొక్కజొన్న పంట కల్లాలలో ములుగుతుంది. ఒకవైపు వాతావరణంలో చేసుకుంటున్న మార్పులు, మరొకవైపు ప్రైవేటు వ్యాపారులు అతి తక్కువ ధరకే కొనుగోలుకు దిగటంతో రైతులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలనలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి పెద్ద బీరవల్లి సొసైటీకి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని సొసైటీ పరిధిలో గల రైతులు వినతి పత్రం అందించారు. అయితే కలెక్టర్ అన్నదాతలకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేస్తామని స్పష్టమై న హామీ ఇవ్వకుండా పరిశీలిస్తామని చెప్పారు. అయితే సోమవారం రావినూతల, ముష్టికుంట్ల అన్నదాతలు ఆందోళన నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సాధించుకోవడంతో వారి స్ఫూర్తితో పెద్ద బీరవల్లి సొసైటీ పరిధి లోని అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై మధిర క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకోకు దిగారు. దీంతో వైరా – జగ్గయ్యపేట, వైరా – మధిర ప్రధాన రహదారిపై సుమారు నాలుగు కిలోమీటర్ల మేర భారీగా రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న హుటా హుటీన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, సీతానగరం రైతులు చిలక నాగరాజు, చిలక దాసు తదితరులతో చర్చలు జరిపారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదని ఎస్సై కు వారు స్పష్టం చేశారు. ఆందోళన ఫలితంగా భారీగా వాహనాలు నిలిచిపోయా యని, ప్ర యాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన విరమించాలని ఎస్సై వారిని కోరారు. అయినా అన్నదాతలు అంగీకరించలేదు. నాలుగైదు సార్లు ఎస్సై అన్నదాతలను అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. ఓ గంట తర్వాత మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. పెద్ద బీరవల్లి సొసైటీకి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి తాము నివేదిక పంపించామని త్వరలో మంజూరు వస్తుందని అన్నదాతలకు తెలిపారు. దీంతో అన్నదాతలు జిల్లా కలెక్టర్ గాని మార్క్ఫెడ్ డిఎం గాని కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తేనే ఆందోళన విరమిస్తామని భీష్మించి కూర్చున్నారు. మార్క్ఫెడ్ డి ఎం ఐలోని శ్యామ్ కుమార్ కు మండల వ్యవసాయ శాఖ అధికారి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రెండు గంటల ఆందోళన అనంతరం మార్క్ఫెడ్ డిఎం శ్యాం కుమార్ స్పందించి పసునూరి వినయ్ కుమార్ కు ఫోన్ చేశారు. పసునూరి వినయ్ కుమార్ లౌడ్ స్పీకర్ పెట్టి మార్క్ఫెడ్ డిఎం మాట్లాడే విషయాలను రైతులకు వినిపించారు. పెద్ద బీరవల్లి సొసైటీకి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తున్నట్లు మార్క్ఫెడ్ డి ఎం ప్రకటించారు. దీంతో అన్నదాతలు తమ ఆందోళన విరమించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తున్నట్లు డిఎం ప్రకటించడంతో అన్నదాతలు విజయం సాధించామనే ఆనందంతో కేరింతలు కొట్టుకుంటూ ఆందోళన విరమించడం విశేషం. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలోనే అన్నదాతలు పెద్దపోలు రామారావు, పెద్దపోలు కోటేశ్వరరావు, ఆళ్ల ప్రసాద్, చిలక నాగరాజు, కటారి నాగేశ్వరరావు, చిలక దాసు, ఆళ్ల లాయర్ బాబు, ఆళ్ళ మోహన్ రావు, ఎనమద్ది వెంకటేశ్వర్లు, మేకల శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారంలో భాగంగా రెండవ రోజు టాలెంట్ టెస్ట్ విజయవంతం

- జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాలు ఆదర్శ పాఠశాలల్లో నిర్వహణ
- విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వివిధ పోటీలు
- వ్యాసరచన నుంచి క్రీడల వరకు విభిన్న కార్యక్రమాలు
- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.జిల్లాలోని 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీస్ ), గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి విభిన్న పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాసరచన, ప్రసంగం, క్విజ్, డ్రామా, డ్యాన్స్, సింగింగ్, క్యారమ్ వంటి కార్యక్రమాలతో పాటు కొన్ని విద్యా సంస్థల్లో రన్నింగ్ వంటి క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల నిర్వహణను జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది పర్యవేక్షించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అధికారులు తెలిపారు.వెల్ఫేర్ వీక్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డివైండర్ డీకొని... నలుగురు కు తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:**రోడ్డు ప్రమాదంలో డివైండర్ డీకొన్న ఘటన లో నలుగురు కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం లోని కొత్తగూడ కు చెందిన నలుగురు యువకులు బైక్ పై మంగళవారం ఖమ్మం నుంచి ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో నేలకొండపల్లి మండల కేంద్రం శివారులో రింగ్ రోడ్డు వద్ద కు రాగానే బైక్ అదుపు తప్పి...డివైండర్ ను డీకొట్టింది. దీంతో నలుగురు కు తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులలో హరి (20), నాగతరుణ్(18), చరణ్(15), మహేందర్ (15) లు ఉన్నారు. వీరిలో హరి చెయ్యి బాగా దెబ్బతిన్నది. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరిలించారు.





# ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి

- యర్రా శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు.
- ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా.






**పాలేరు ఆర్.సీ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** కేంద్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రాంజీ బిల్లు తీసుకువచ్చి ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని దేశ ప్రజలందరూ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వ్యవసాయ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వి బి జి రాంజీ బిల్లు కారణంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతల నుండి వైదొలిగి రాష్ట్రా ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని షరతులు విధిస్తూ భవిష్యత్తులో ఈ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని ఇప్పటికే ఉపాధి పనులకు కేవలం 69 వేల కోట్ల కేటాయించి చేతులు దులుపుకుందని దీని కారణంగా కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదని గతంలో కొనసాగినటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని రోజుకి 800 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ .12,000 ఇస్తానన్న వాగ్దానం అమలు చేయడం లేదు. వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంత వరకు పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ .2,500 పథకం అమలు చేస్తామని నేటికి నోచుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని 120 రోజులు నిర్వహిస్తామని రోజు కూలి 400 ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం నేటికీ అమలు కావడం లేదు. ఉపాధి హామీ కరువు పనుల బిల్లులు జనవరి నుంచి నేటి వరకు మూడు నెలలు దాటిన కూలీలకు డబ్బులు మంజూరు కాలేదు దీని ఫలితంగా పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో అర్ధఆకలితో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తూరు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు శీలం గురుమూర్తి, మండల నాయకులు రెడ్డిమల్ల వెంకటయ్య, కందుల బాబు, జువ్వాజి శీను, కర్ణబాబు కాస్తాల వీరబాబు, ఎర్రబోయిన వీరస్వామి, గుగలోత్ నాగేశ్వరరావు, ఎస్ కే బాబు, హరిలాల్, రూప్లా నాయక్ , కృష్ణంరాజు, జయరాజు, వీరస్వామి, ,అబ్బులు, ఇరుగు వెంకన్న, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నాయకులు ఉడుగు వెంకన్న, సీతారామయ్య, వెన్ను ఉపేందర్, పుష్పమ్మ, వెంకటమ్మ, ఉప్పమ్మ, లక్ష్మి ,ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ డివిజన్లో "బడిబాట" కార్యక్రమం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ ఎనిమిదవ డివిజన్ వెంకటగిరి హైస్కూల్లో హెచ్ఎం కృష్ణకుమారి మరియు 8వ డివిజన్ కౌన్సిలర్ సంఘాని సుశీల బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి లక్ష్యంగా "బడిబాట" కార్యక్రమాన్ని ప్రారంభించింది. 6 నుండి 10 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాల బాలికలు తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా చదువు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, విద్యా సామగ్రి అందజేయబడుతున్నాయి. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి పిల్లవాడికి ఉచిత మరియు తప్పనిసరి విద్య కల్పించేందుకు అధికారులు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దాలని అధికారులు పిలుపునిచ్చారు. "బడిబాట" కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో శాతం శాతం అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘానికి వెంకటేష్, చెరుకుపల్లి ఆనందరావు, పెద్దేటి సంతోష్, దేవర్ రమేష్, చిన్నంశెట్టి శశి, ఏసు, రాములు, స్కూల్ టీచర్ కోకిల మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులు, శ్రేణుల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించనైనది.ముందుగా శ్రేణులు ప్రత్యేకంగా తయారుచేయించిన కేక్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు భానోత్ బాలాజీ నాయక్,మరియు ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మనం అందరం కలిసి కట్టుగా క్రమశిక్షణతో ఉండి పార్టీ అభివృద్ధికొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు భానోత్ రామ్మూర్తి నాయక్,చింతమల్ల రవి, ఉన్నం రాజశేఖర్,మూడుముంతల గంగరాజు యాదవ్, హఫీజుద్దీన్, మస్తాన్, రాజశేఖర్,గుమ్మా రోశయ్య ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం బెల్లంకొండ శరత్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,వేల్పుల మురలి, శేఖర్,మెరుగు రత్నరాజు,రత్నాకర్,లింగం శ్రీనివాస్,హరినాథ్,గొల్లపూడి వీరయ్య,కిలారి వెంకటరమణ, దుర్గ, పంది రాజు గౌడ్, ప్రతిభారెడ్డి, అన్నపూర్ణ, భవాని, సైదులు,బిక్షపతి రాథోడ్,రఫీ,బబ్బూరి నరేంద్ర,యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మం డీసీసీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

- కల్లూరు మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**కల్లూరు, ఏప్రిల్ 21: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సత్యనారాయణ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేశారు. నూతి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజును సేవా కార్యక్రమాల్లో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్ జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి డీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు కిసాన్ ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకటరామిరెడ్డి మత్తి శ్రీనివాస్ రావు జక్కం కృష్ణయ్య, సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నకొరుకొండిలో డ్రైనేజీ కష్టాలకు చెక్

- కోటి రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభం





**కల్లూరు, ఏప్రిల్ 21: ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చిన్నకొరుకొండి గ్రామానికి దశాబ్దాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించనుంది. గ్రామ సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి చొరవతో ఆర్ అండ్ బి నాన్ ప్లాన్ నిధుల నుంచి సుమారు కోటి రూపాయల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పొడవు 400 మీటర్లు మరియు ఆర్లపాడు బీటీ రోడ్డు నుంచి మధిర వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. జేసీబీ సహాయంతో కాంక్రీట్ పనుల కోసం సైడ్ డ్రైనేజీ పునాదులు తీస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతా నారపరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పనులు చేపట్టాం. చిన్నకొరుకొండిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పనులు వేగంగా పూర్తి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి, ప్రముఖులు సీఈ గుజ్జు చిన్న పుల్లాదాస్, వైస్ సర్పంచ్ రెడ్డి సుబ్బారావు, విశ్రాంత ఉద్యోగి కుమ్మరి రామారావు, ఆర్ అండ్ బి అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజేఎస్ ప్లీనరీ కి ప్రతీ గడప నుంచి కదిలిరావాలి

- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** హైద్రాబాద్ లో జరగనున్న తెలంగాణ జన సమితీ ప్లీనరీ కి ప్రతీ వాడ,. ప్రతీ ఇంటి నుంచి ఉద్యమకారులు కదిలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తకొత్తూరు లో మంగళవారం ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...టీజేఎస్ 4 వ ప్లీనరీ హైద్రాబాద్ లో మే 12 న జరుగుతుందని తెలిపారు. ఈ ప్లీనరీ విజయంతం కోసం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ప్లీనరీ జయప్రదం ను కోరుతూ... గ్రామాలలో విస్తుతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ ను నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరు సాగించనున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నయ రాజకీయాలకు వేదికగా నిలిచిన టీజేఎస్ ప్లీనరీ తరువాత మరింత బలోపేతం కానున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు. తీగ రాములు, పి.ధనమూర్తి, మల్సూర్, ఆంజనేయులు, యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అది శంకరాచార్యుల జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** అది శంకరాచార్యులు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం లో శంకరాచార్యుల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. లలితా, సౌందల్య లహేరి, పారాయణం ను నిర్వహించారు. పెద్ద మెత్తం లో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ చంద్రమూళి, జక్కేపల్లి పాపయ్య, జ్వాలయ్య, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, ఆలయ అర్చకులు శివయ్య. ఉషారాణి, వేదమ్మ, పావని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు 'ఉద్యమ్' రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- - డీపీఎం ఆంజనేయులు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** యువత మరియు మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నా, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలన్నా ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు పొందడానికి 'ఉద్యమ్' రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మదర్ తెరిసా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల బలోపేతానికి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తోందని, ఆ అవకాశాలను అందుకోవడానికి ప్రతి ఒక్కరూ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నేలకొండపల్లి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు ఉత్పాదక రంగాలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఏపీఎం సురేందర్ మాట్లాడుతూ.. మండలంలోని మహిళా సంఘాల పనితీరు, రికార్డుల నిర్వహణ మరియు భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, వివిధ గ్రామ సంఘాల బాధ్యులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి
- విజయం తర్వాత ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి
- విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి
- ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు.కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు.ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు.మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలీలు తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు.విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు.విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి పరిజ్ఞానాన్ని సాధించే దిశగా కృషి చేస్తే విజయం సహజంగా వస్తుందని, వైఫల్యాలు మనల్ని ఆపకూడదని చెప్పారు. జీవితం అనేది సవాళ్లతో నిండినదని, వాటిని ఎలా అధిగమిస్తామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. కష్టాల ద్వారా వచ్చిన ఫలితాలు మరింత విలువైనవని తెలిపారు.జీవితంలో అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, ఒక అవకాశం కోల్పోయినా మరో అవకాశం వస్తుందని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో పట్టుదలగా ఉండాలని సూచించారు.అడ్డంకులు, వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల విద్యను నేర్చుకోవడం సులభమైందని,సోషల్ మీడి యా, రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నె ట్‌ను సానుకూలంగా వినియోగిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని,ప్రపంచంలో జరుగుతున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు.చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు.ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు.కొంత మంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి కృషి చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని,ఆ పరీక్షలలో మూడు గంటల సమయం ఎంతో కీలకమని,ముందుగానే సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. మనకంటే ఎక్కువ కష్టాలు ఎదుర్కొనే ఎంతో మంది ఉన్నారని గుర్తుంచుకుని ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే,ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ,విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవి బాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, అంబేద్కర్ కళాశాల,మోడల్ కాలేజీ ఎస్ఓ లు, సంబంధిత అధికారులు,విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాంకేతిక వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు పెంపు

- జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మ
- పదవ తరగతి తర్వాత సంప్రదాయ కోర్సులకు పరిమితం కాకూడదు
- చేనేత రంగంలో ఆధునిక సాంకేతికతతో విస్తృత అవకాశాలు
- తక్కువ ఫీజుతో నాణ్యమైన శిక్షణ – స్టైఫండ్ సౌకర్యం
- డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులు ముందుకు రావాలి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పదవ తరగతి తర్వాత విద్యార్థులు కేవలం సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా,ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే సాంకేతిక వృత్తి విద్యను ఎంచుకోవాలని హన్మకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం.విజయలక్ష్మి అన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయ లక్ష్మి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో చేనేత రంగం ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్టైల్ కెమిస్ట్రీ వంటి అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ & టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి ఉన్న అవకాశాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. మగ్గం నేయడమే కాకుం డా సి ఎ డి (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్), స్మార్ట్ గార్మెంట్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కోర్సు చదువుతున్న కాలంలో విద్యార్థులకు నెలకు రూ.2,500 స్టైఫండ్, చేనేత కుటుంబాల వారికి అదనంగా రూ.5,000- వరకు లభించే అవకాశం ఉందన్నారు. ఏడాదికి కేవలం రూ. 4,250 ఫీజుతో ఈ కోర్సు పూర్తి చేయవచ్చని, అనంతరం పెద్ద టెక్స్టైల్ కంపెనీలలో ఉద్యోగాలు లేదా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత అర్హతగా ఉండగా, మొత్తం 60 సీట్లు మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేయబడతాయని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ మొదటి వారం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణం,నాంపల్లి, హైదరాబాద్‌లో సమర్పించవచ్చన్నారు. ఖమ్మం జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అధికారులు కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ సిబ్బంది,విద్యార్థులు ,తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.